బీఆర్ఎస్ పాలనలోనే పీహెచ్‌సీ మంజూరు : మాజీ జడ్పీటీసీ

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ సూర్యభాష్యనాయక్

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 13 : మండలానికి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బీఆర్ఎస్ పాలనలోనే మంజూరు చేశామని మాజీ జడ్పీటీసీ సూర్యభాష్యనాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లోనే నూతనంగా మండలాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రజలకు పాలన చేరువ అవ్వాలనే ఉద్దేశంతో నూతన మండలం ఏర్పాటు చేశామన్నారు. సెప్టెంబర్ 22, 2023లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం మండలానికి పీహెచ్‌సీని మంజూరు చేసిందని, కాంగ్రెస్ నాయకులు అది తెలియక తామే మంజూరు చేయించామని చెప్పడం వారి అవివేకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందు 6 గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్లూరి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రమణరాజు, మాజీ ఎంపీపీ సలహాదారుడు అల్లి పెద్దిరాజు, వెంకట్‌రెడ్డి, రంగసాయి, ముత్తయ్య, బాలూనాయక్, కోట్యా, శంకర్‌నాయక్, బుజ్జి, వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : శ్రీనివాస్‌గౌడ్

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 13 : గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కోరారు. దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో గల బాలికల సంక్షేమ హాస్టల్‌ను శుక్రవారం ఆయన సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట చొల్లేటి భాస్కరాచారి, కృష్ణాచారి, లావుడ్య భాషానాయక్, వార్డెన్ రేణుక, సిబ్బంది లలిత, రమణమ్మ, విద్యార్థినులు ఉన్నారు.

తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న పున్నమినాగులు

శాలిగౌరారం, డిసెంబర్ 13 : తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడాన్ని నిరసిస్తూ మండలంలోని మనిమద్దె గ్రామంలో శుక్రవారం తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అంకర్ల పున్నమి నాగులు, జోర్క నగేశ్, శ్రీను, నాగరాజు, వెంకన్న ఉన్నారు.

'పబి' పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి : రమేశ్

విద్యార్థినులకు స్నాక్స్ అందిస్తున్న ఉపాధ్యాయులు

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 13 : పదో తరగతి విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు వడ్త్యా రమేశ్ అన్నారు. రమేశ్ సహకారంతో పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్‌లో 10వ తరగతి విద్యార్థినులకు అందించిన స్నాక్స్‌ను శుక్రవారం ఎంఈఓ మాతృనాయక్ వారికి అందించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4వ రోజు కొనసాగిన సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య

రామగిరి, డిసెంబర్ 13 : సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరసన సమ్మె శుక్రవారం 4వ రోజు కొనసాగింది. విద్యాశాఖ ఎంఈఓలు, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సీఐటీయూతో పాటు వివిధ సంఘాల, పార్టీల నేతలు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ నాయకులు అవుల రవీందర్, ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలాజీనాయక్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి, సమగ్రశిక్ష మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి పాల్గొన్నారు.

ఎంజీయూ యోగా టీమ్ ఎంపిక

ఎంజీయూ యోగా టీమ్‌కు ఎంపికైన విద్యార్థులు

రామగిరి, డిసెంబర్ 13 : ఎంజీయూ యోగా టీమ్‌ను శుక్రవారం యూనివర్సిటీలో నిర్వహించిన పోటీల్లో ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను త్వరలో జాతీయ స్థాయిలో కళింగలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు పంపనున్నట్లు స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ హరీశ్ వెల్లడించారు. పీడీలు శ్రీనివాస్‌రెడ్డి, మురళీ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం

నల్లగొండ రూరల్, డిసెంబర్ 13 : లగచర్లలో రైతు భరోసాపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు రైతు వీర్యా నాయక్‌ను అరెస్టు చేసి బేడీలు వేసినందుకు నిరసనగా బీజేపీ కిసాన్ మోర్చ అధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ బస్టాండ్ సమీపంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

HOUSE FOR SALE
House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

WANTED
★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777630

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

- సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

మిర్యాలగూడ, డిసెంబర్ 13 : ప్రభుత్వ భూములను ఆక్రమించినా, విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హెచ్చరించారు. పట్టణంలోని తాళ్లగడ్డ శివారులో సర్వే నంబర్ 60, 61లో గల ప్రభుత్వ భూమిలో శుక్రవారం అధికారులు ఆయన ఆధ్వర్యంలో బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నంబర్ 60, 61లో 12.14గుంటల సీలింగ్ భూమిని 1978లో కొంతమంది రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆ భూమిని అమ్మకం, కొనుగోలు చేయకూడదన్నారు. ప్రస్తుతం 1.18ఎకరం ఖాళీ భూమిని గుర్తించామని, ఈ భూమిని ఎవరు ఆక్రమించకుండా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట తాసీల్దార్ హరిబాబు, ఆర్ఐ ఠాకూర్ రామకృష్ణ, సర్వేయర్ ఖాద్రి ఉన్నారు.

నిలకడగా గురుకుల విద్యార్థి ఆరోగ్యం

చికిత్స పొందుతున్న సాయి గణేశ్

కేతేపల్లి, డిసెంబర్ 13 : మండల పరిధిలోని బొప్పారం గ్రామ శివారులో గల మూసీ గురుకుల పాఠశాలలో గురువారం రాత్రి పాము కనిపించడంతో పరుగెత్తుతూ కిందపడి గాయపడ్డ నీలం సాయిగణేశ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు శుక్రవారం తెలిపారు. కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన నీలం యాదగిరి కుమారుడు సాయిగణేశ్ మహాత్మా జ్యోతిబాపూలే మూసీ గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. సాయిగణేశ్ తన స్నేహితులతో కలిసి గురువారం సాయంత్రం ఆటలు ఆడిన తర్వాత స్నానం చేసేందుకు బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. అక్కడ పాము కనిపించడంతో భయాందోళనకు గురై బయటకు పరుగు పెట్టాడు. ఈ క్రమంలో కాలికి గాయమై రక్తస్రావమైంది. గమనించిన తోటి విద్యార్థులు సిబ్బందికి తెలుపడంతో చికిత్స నిమిత్తం విద్యార్థిని నకిరేకల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పాముకాటుపై అనుమానం ఉందని బాలుడి కుటుంబ సభ్యులు తెలుపడంతో నల్లగొండ ఆసుపత్రి వైద్యులు సాయిగణేశ్‌కు యాంటివీనం ఇంజెక్షన్ చేశారు. ఇంజెక్షన్ తరువాత బాలుడి శరీరంపై దద్దుర్లు ఏర్పడడంతో భయాందోళనకు గురైన వైద్యులు మెరుగైన చికిత్స కోసం అక్కడ నుంచి హైదరాబాద్‌లోని నీలోఫర్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన అనంతరం సాయి గణేశ్ ఆరోగ్యం మెరుగుపడినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ ధనమ్మను వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా స్విచ్‌ఆఫ్‌లో ఉంది. అయితే గత నెల 19వ తేదీన ఇదే పాఠశాలలో ఓ విద్యార్థి పాముకాటు గురికావడం తెలిసిందే. అయినప్పటికీ సిబ్బంది పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : డీఎస్పీ

ఆకతాయిలకు కౌన్సిలింగ్ ఇస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, డిసెంబర్ 13 : ఆడపిలలపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. షీటీమ్, వన్ టౌన్, టూటౌన్ పోలీసులు పట్టణంలోని జూనియర్ కళాశాల, హైస్కూల్‌లో శుక్రవారం ప్రత్యేక తనిఖీలు చేశారు. ఆయా తనఖీల్లో డీఎస్పీ హాజరై మాట్లాడుతూ విద్యార్థినుల పట్ల కొందరు ఆకతాయిలు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించామని, 10 మంది అనుమానితులను స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలి : పీడీ శేఖర్‌రెడ్డి

ముదుదండ్లలో నర్సరీని పరిశీలిస్తున్న పీడీ శేఖర్‌రెడ్డి

చందంపేట, డిసెంబర్ 13 : గ్రామాల్లోని నర్సరీలపై పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముదుదండ్ల గ్రామంలోని వన నర్సరీని శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ లక్ష్మి, ఏపీఓ వరలక్ష్మి, వర్మ, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

జనయేత్రి సేవలు అభినందనీయం : ఎంఈఓ బాలూనాయక్

విద్యార్థులకు టై, బెల్టు అందిస్తున్న ఎంఈఓ తదితరులు

మిర్యాలగూడటౌన్/మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 13 : జనయేత్రి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎంఈఓ బాలూనాయక్ అన్నారు. మండలంలోని అవంతీపురం ప్రాథమిక పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ కుమారుడు మహ్మద్ షరీఫ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు టై, బెల్టు, ఐడెంటిటీ కార్డులు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చింతమధు, వి.శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు డోరతి, వేణుధర్, రవీందర్‌రెడ్డి, జి.సాల్మన్, మణి, నాగమ్మ, జనయేత్రి ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు అహ్మద్, తాజ్‌బాబా, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

మిర్యాలగూడ, డిసెంబర్ 13 : పట్టణంలోని ఈదులగూడ జడ్పీహెచ్ఎస్‌లోని విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో బీఎం.నాయుడు శుక్రవారం పండ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అదే విధంగా అవంతీపురం వృద్ధాశ్రమంలో కూడా అందించారు.

మామపై దాడి కేసులో కోడలికి రిమాండ్

వేములపల్లి, డిసెంబర్ 13 : మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన గగిన పల్లి మణిమాల దివ్యాంగుడైన తన మామ బుచ్చిరెడ్డిపై చెప్పుతో దాడి చేయగా ఆ వీడియో ఈనెల 8న సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీంతో పోలీసులు మణిమాలను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

కనగల్ వాసికి జాతీయ ఉత్తమ సేవా పురస్కారం అవార్డు

నల్లగొండ సిటీ, డిసెంబర్ 13 : వివిధ రంగాల్లో సేవలు అందించిన కనగల్ మండలానికి చెందిన బండమీది అంజయ్యకు గద్దర్ జాతీయ సేవా పురస్కారం అవార్డు దక్కంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లా గన్నవరంలో మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం అంజయ్యకు అవార్డును అందించారు.

మాజీ ఎంపీపీ ఆత్మహత్యాయత్నం

గుర్రంపోడు, డిసెంబర్ 13 : మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మంచికంటి వెంకటేశ్వర్లు గురువారం రాత్రి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు.. కొండ మల్లేపల్లిలోని తన ఇంట్లో ఉదయం నిద్ర లేవక పోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు గది తలుపులు పగులగొట్టి చూడగా అపస్మారక స్థితిలో ఉండడాన్ని గమనించారు. వెంటనే హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు. గదిలో నిద్ర మాత్రల ఖాళీ షీట్లు ఉండటాన్ని బట్టి నిద్ర మాత్రలు మింగినట్లు నిర్ధారించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లావాదేవీలే ఆత్మహత్యాయత్నానికి కారణమని తెలుస్తున్నది. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

పశు వైద్య శిబిరం

త్రిపురారం, డిసెంబర్ 13 : మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో పశుగణాభివృద్ధి, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ సీహెచ్.నాగేంద్ర మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 42గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వైద్యం అందించినట్లు తెలిపారు. అదేవిధంగా 25 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఏ ఎన్.రాహుల్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.శివారెడ్డి, గోపాలమిత్రలు పి.అశోక్ పాల్గొన్నారు.

ఏపీజీవీబీ ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 13 : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంకు (ఏపీజీవీబీ) ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ)గా మారనుంది. 2025 సంవత్సర ప్రారంభం నుంచి ఏపీజీవీబీ టీజీబీలో విలీనం కానుంది. దీని కారణంగా కొన్ని సాంకేతిక సమస్యలు నెలకొంటాయని, ఈ నెల 28 నుంచి 31 వరకు బ్యాంకు సేవలు నిలిచిపోతాయని నల్లగొండలోని సావర్కర్ నగర్ ఏపీజీవీబీ బ్రాంచి మేనేజర్ బి.నవీన్‌కుమార్ తెలిపారు. ఖాతాదారులు ఈ నెల 27వ తేదీలోపు తమ బ్యాంకు కార్యకలాపాలను పూర్తి చేసుకోవాలని కోరారు. ఒకప్పటి నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇరవై సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుగా మారింది. తిరిగి ఇప్పుడు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారుతుంది. కావున ఖాతాదారులు గమనించగలరని బ్యాంకు మేనేజర్ తెలిపారు.

ఈ నెల 16 నుంచి సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 13 : ఈనెల 16 నుంచి సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడల, యువజన శాఖ జిల్లా అధికారి కుంభం నర్సిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు ccmcup2024.telanga.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

మిర్యాలగూడ/డిండి/మాడ్గులపల్లి : క్రీడాకారులు పల్లె నుంచి ప్రపంచ స్థాయికి ఎదుగాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సీఎం కప్ క్రీడలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. డిండి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో సీఎం కప్ క్రీడలను ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ప్రారంభించి మాట్లాడారు. మాడ్గులపల్లి మండల కేంద్రంలోని సెవెంత్ డే ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీలను ఎంపీడీఓ తిరుమలస్వామి ప్రారంభించారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలోని ఎంపీపీఎస్‌లో సీఎం కప్ క్రీడలను ఎంఈఓ పద్మ ప్రారంభించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ యాదయ్య

మాల్, డిసెంబర్ 13 : దేవరకొండలో నేడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ బి.యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండలోని జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అదాలత్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

సలీమ్ (ఫైల్)

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 13 : హైదారాబాద్‌లో ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన షేక్ సలీమ్ (37) కొంత కాలం క్రితం జీవనోపాధి కోసం హైదారాబాద్ వెళ్లి భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తూ రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో నివాసముంటున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం పనికి వెళ్లి మూడంతస్తుల భవనం పై పని చేస్తుండగా తాను నిల్చున్న పరంజికర్ర ఒరిగి కింద పడ్డాడు. ఈ ఘటనలో సలీమ్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కృష్ణ

కట్టంగూర్, డిసెంబర్ 13 : నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని పామనుగుండ్ల గ్రామానికి చెందిన బండారు కృష్ణ నియమితులయ్యాడు. నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశానికి కృతజ్ఞతలు శుక్రవారం తెలిపాడు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 13 : నియోజకవర్గంలోని సుమారు 36 మంది లబ్ధిదారులకు రూ.9.73లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సూర్యభాష్యనాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎకులూరి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రమణరాజు, రంగసాయి, కోట్యా, బాలు, వెంకన్న, బుజ్జి, వెంకట్‌రెడ్డి, నాసర్‌రెడ్డి, బిచ్యానాయక్ పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని జాలోనిగూడేనికి చెందిన పవిత్రకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.38వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ బాధితురాలికి అందించారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే వీరేశం

ఎరసానిగూడెంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, డిసెంబర్ 12 : గెలుపోటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని ఎరసానిగూడెంలో ఎంటీఆర్‌డీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

బాలికలకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే బీఎల్ఆర్

కేజీబీవీ జూనియర్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడరూరల్, డిసెంబర్ 13 : బాలికలకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆలగడప గ్రామ శివారులో రూ.3.25 కోట్ల వ్యయంతో నిర్మించే కేజీబీవీ ఆశ్రమ పాఠశాల అనుబంధ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇటీవల ఆశ్రమ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కావడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, ఎంఈఓ లావూరి బాలూ నాయక్, ఎస్ఓ పార్వతి, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డును నాణ్యతతో నిర్మించాలి : ఎమ్మెల్యే బాలూనాయక్

బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండరూరల్, డిసెంబర్ 13 : రోడ్డు పనులను నాణ్యతతో, వేగంగా నిర్మించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండలంలోని తాటికోల్ నుంచి కొమ్మేపల్లి వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించారు. అదే విధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మీబాలనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ మారుపాక అరుణాసురేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : ఆర్డీఓ అశోక్‌రెడ్డి

రికార్డులు పరిశీలిస్తున్న చేస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

కట్టంగూర్, డిసెంబర్ 13 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంతో పాటు ఆర్డీఓ కార్యాలయానికి రిపోర్టు చేయాలని నల్లగొండ ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి అన్నారు. కట్టంగూర్ తాసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ధరణి దరఖాస్తులను నెలరోజుల్లో పూర్తి చేయాలని తాసీల్దార్‌ను ఆదేశించారు. తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, డీటీ సుకన్య, ఆర్ఐ కుమార్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు చిట్యాల వి